విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 9 మార్చి, 2025 4 పేజీలు

మహిళల అభ్యున్నతికి కృషి చేయాలి

ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.జిలానిఖాన్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా, ఎన్. ఎఫ్.టి. ఈ కార్యాలయంలో ఏఐబిఎస్ ఎన్ఎల్ పిడబ్లుఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కట్ చేసినారు. వి.లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి.జిలానిఖాన్ మాట్లాడుతూ నేటి మహిళలు ఈ విప్లవ వారసత్వం గురించి వివరంగా తెలుసుకోకుండా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం జరుపుకోవటం సాధ్యం కాదు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం జరుపుకోవటం మొదలై 114 ఏళ్ళు పూర్తి చేసుకున్నాం. ఈ కాలంలో ప్రపంచ వ్యాపిత మహిళలు తమ పోరాటాల ద్వారా ఎన్నో ముందడుగులు వేశారు. రష్యాలో బోల్షివిక్ విప్లవం విజయవంతమైన తర్వాతే బ్రిటన్, అమెరికా, జర్మనీ తదితర అనేక దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లభించింది. అయితే మహిళల విముక్తి పోరాటంలో అతి ముఖ్యమైన పోరాటం ఇంకా మిగిలే ఉంది. ప్రస్తుత

2లో

మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి మహ్మద్ ఫరూక్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ ఛైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగావున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

ఓర్పు నేర్పుసహనం మహిళల సొత్తు : వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అని అన్నారు. తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధ్కెర్యం, ఆత్మ గౌరవంతో ఏద్కైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని ఆమె

2లో

ఎస్‌టీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఎస్టీయూ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళ్రావు నగర్ లో జిల్లా మహిళా కార్యదర్శి జి.మాధవి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుటకు క్లారా జెట్కిన్ కారకురాలని 1911 మార్చ్ 8 నుండి ప్రతి సంవత్సరం కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ షరినా మాట్లాడుతూ 'ఆడపిల్లను బ్రతకనిద్దాం- ఆడపిల్లను ఎదగనిద్దాం', సమాజంలో స్త్రీ పాత్ర కొలవలేనిదని, అమ్మగా, చెల్లిగా భార్యగా, స్నేహితురాలిగా అద్భుత మైనదని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదవ తరగతి విద్యార్థుల్ని ఉద్దేశించి రాబోయే పరీక్షల సమయాలలో మానసిక ఒత్తిడికి గురి కాకుండా, ప్రశాంతమైన మనసుతో ఉండాలని, మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించడం జరిగినది. మరో ముఖ్య అతిథి డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ స్త్రీలు కుటుంబానికి ఒక దిక్సూచి లాంటి వారిని, సముద్రమంతా జ్ఞానం కలిగినవారని, ప్రేమ, ఓర్పు, సహనం కలిగిన వారని మాట్లాడటం జరిగినది. ఉపాధ్యాయురాలు ఎస్.మాలతి మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా శాఖ వారు మా పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు జరపటం సంతోషంగా ఉన్నదని తెలియజేశారు.
జిల్లా అధ్యక్షుడు వై.అశోక్ బాబు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయినిల సమస్యల పరిష్కారానికి వెనకాడదని, ఇప్పటివరకు వృత్తిపరంగా మహిళల

2లో

మహిళా సాధికారిత తెలుగుదేశంతోనే సాధ్యం

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ రాష్టంలో మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళలు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొనిమాట్లాడుతూ రాష్టంలోని ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే ఏకైక లక్ష్యంతో ని కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలను రాజకీయంగా ప్రోత్సహించాలనే తెలుగుదేశం పార్టీ విధానంలో భాగంగా చంద్రబాబు నాయుడు చొరవతోనే తాను ఎమ్మెల్యే అయ్యానన్నారు. ఆర్థిక భారం అని తెలిసినా 2 వేల 600 కోట్ల సబ్సిడీని భరిస్తూ దీపం 2 పథకం ద్వారా 90 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆశయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్లో శిక్షణ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసేందుకు ప్రభుత్వం 255 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి విజయమ్మ. టిడిపి మహిళా విభాగ నాయకురాళ్లు భూదేవి, కప్పిర పార్వతి, వనజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలులక్ష్మీ సునంద ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయా రంగాల్లో రానిస్తున్న మహిళలను సత్కరించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రానిస్తుండడం అభినందనీయమని తెలిపారు. ఒకప్పుడు మహిళ రాణించా లన్న పురుషుడు పాత్రకొంత అవసరం ఉండేదని నేడు అలా కాకుండా మహిళలే ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ విజయాలను సొంతం చేసుకుంటూ తమకు తిరుగు లేదని చాటుకుంటున్నారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా వారి నిర్ణయాలను గౌరవిస్తూ మహిళలను ప్రగతి పథంలో నిలిపే పార్టీ అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా అందుకు అనుగు ణంగా మహిళలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నత క్షణమే పరిష్కరించాలన్న దృక్పథం కలవారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు తీసుకు వచ్చారన్నారు. అందులో భాగంగా ఆసరా, చేయూత, కాపు నేస్తం వంటి పథకాలతో మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించేందుకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకొని మహిళా పక్షపాతి ప్రభుత్వాన్ని సాదించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి, కాకాణిపూజిత, మహిళా జెడ్పిటిసి సభ్యులు, మహిళా మండల పరిషత్ అధ్యక్షులు, మహిళా కార్పొరేటర్లు, పలు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలతో జనసేన

విశాలాంధ్ర-ముత్తుకూరు: గిరిజన మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నట్టు జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన వీర మహిళ వాణి భవానితో కలిసి ఆయన మండలంలోని జంగాల కండ్రిగ గిరిజన కాలనీలో మహిళలతో కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారి సమస్యలను తెలుసుకుని వారికి చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో బొబ్బేపల్లి సురేష్ నాయుడు నియోజకవర్గంలో కూటమి సభ్యులతో కలిసి కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడే ఆ ప్రాంతం అంతా కూడా సుభిక్షంగా ఉంటుంది అనేది మన చరిత్ర అని తెలిపారు. జనసేన పార్టీ మహిళల కోసం మహిళలకి రాజకీయాలలో సమిష్టి స్థానం కల్పించే విధంగా వీర మహిళా విభాగాన్ని, వాళ్ళని అన్ని విధాల పవన్ కళ్యాణ్ ఆదరించి వారికి పార్టీలో సముచిత స్థానాన్ని కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు సందారి శ్రీహరి, ముత్తుకూరు మండల నాయకులు అశోక్ ,మస్తాన్, రహమాన్, చిన్న ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి వారి జీవన విధానాలు ఏ విధంగా ఉన్నాయో అన్న విషయాలను కూడా తెలుసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలందరికీ చీరలను వాణి భవాని పంపిణీ చేశారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో..

(మొదటి పేజీ తరువాయి) సదుపాయాల విషయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం రాజీలేని పోరాటం చేసిందని మాట్లాడటం గుర్తుచేయడం జరిగి నది. ప్రధాన కార్యదర్శి కే.నరసింహ మాట్లాడుతూ స్త్రీలు గౌరవించిన చోట, స్త్రీలు రక్షించిన చోట, స్త్రీలకు హక్కులు కల్పించిన చోట మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేయాలని మాట్లాడటం జరిగింది. ప్రధానోపాధ్యాయులు భూపాల్ రాజు మాట్లాడుతూ సమాజంలో ప్రజాప్రతినిగా కావచ్చు, అధికారిగా కావచ్చు, ఉద్యోగిగా కావచ్చు స్వతంత్రంగా తన విధులను తాను చేసుకునేంత స్వేచ్ఛ, స్వాతంత్రం ఇచ్చిన రోజునే మహిళా సాధికారత కు అర్థం పడుతుంది అని చెప్పడం జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాజ్మనోహర్ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థినీ, విద్యార్థుల జీవితానికి 10వ తరగతి తొలిమెట్టని మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు చదువుకొని, మంచి మార్కులతో పాఠశాలకుజిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించడం జరిగినది. ఆర్థిక కార్యదర్శి పి సుమన్ మాట్లాడుతూ అక్షరం నుంచి అంతరిక్షం వరకు పురుషులతో సమానంగా మహిళలు ముందున్నారని, అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్నారని మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం హాజరైన మహిళలందరినీ ఎస్టీయు నెల్లూరు జిల్లా శాఖ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్టియు నెల్లూరు నగర కార్యదర్శి నారాయణరెడ్డి, హై స్కూల్ సిబ్బంది 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి పార్టీల ఆత్మీయ సమావేశ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-గుడ్లూరు: ఆదివారం ఉదయం 10 గంటలకు గుడ్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరగనున్న కూటమి పార్టీలు ఆత్మీయ సమావేశం ఏర్పాట్లను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఉదయం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న సందర్భంగా గుడ్లూరు మండలంలో నియోజకవర్గ స్థాయిలో కూటమి పార్టీ నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపాల్గొంటున్నారని తెలిపారు. అదేవిధంగా వి.పి.ఆర్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గం లోని సుమారు 150 మంది వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లపంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, మేకల మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, రావూరి వేణు, చిత్తారి మల్లికార్జున, మేకపోతుల రాఘవులు, జొన్నలగడ్డ రమణమ్మ, జాజుల శీను మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో సిసి రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కట్టువపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా అరుంధతి వాడ కృష్ణ మందిరం వీధిలో రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనడంతో టిడిపి నాయకులు పోతారెడ్డి నందగోపాల్ రెడ్డి, ఏంట్రాపల్లి మహేంద్ర, పిడూరు మల్లికార్జున్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దీంతో ఎమ్మెల్యేకు టిడిపి నాయకులతో పాటు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. గతంలో వర్ష కాలంలో మొక్కల్లో నీళ్లలో రోడ్డుపై నడిచే వాళ్ళమని ఎమ్మెల్యే మాపై దయవుంచి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మైన్ డైమండ్ షో ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో మైన్ డైమండ్ షో ప్రారంభమైంది. 11వ తేదీ వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రదర్శనను 2024 - మిస్ నెల్లూరు సుప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిస్ నెల్లూరు సుప్రియ మాట్లాడుతూ ఈ డైమండ్ షోలో రోజు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ నగలు అందుబాటు ధరలో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో షోరూం హెడ్ షాహిద్, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) పెట్టుబడిదారీ వ్యవస్థను సర్వనాశనం చేసి సోషలిస్టు వ్యవస్థను స్థాపించే పోరాటంతో మహిళా విముక్తి పోరాటం ముడిపడి ఉంది అనే అతి ముఖ్యమైన విషయాన్ని మహిళలు ఇంకా నికరంగా గుర్తించాల్సి ఉంది. పెట్టుబడిదారీ సమాజంలో మహిళల మీద ఇంటా, బయటా రెండు చోట్లా దోపిడీ జరుగుతోంది. పెట్టుబడిదారులకు చౌక శ్రమను అందించడం, పెట్టుబడిదారీ వర్గానికి కావాల్సిన కార్మికవర్గాన్ని నిరంతరంగా పునరుత్పత్తి చేయడం వంటి బాధ్యతలన్నీ నేడు మహిళలు మోస్తోన్న భారాలే. లాభం కేంద్రంగా నడిచే ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్త్రీ, పురుష కార్మికులందరూ ఉమ్మడి పోరాటం చేయనిదే మహిళల సమస్యలకు నిజమైన పరిష్కారం సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమం లోకే. సూర్యనారాయణ, ఇందిర, స్వర్ణమ్మ, పుష్పమ్మలతో పాటు యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో మహిళలకు సన్మానం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కందుకూరు వైయస్సార్సీపి కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన మహిళా సాధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళా మణులను, మహిళా నాయకులను ఘనంగా దుశ్శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా శాస్త్ర సాంకేతిక సామాజిక శ్రామిక రంగాలలో సగభాగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి, కందుకూరు నియోజకవర్గం అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి, పట్టణ మాజీ కౌన్సిలర్ కరిమున్నీసా, వైయస్సార్సీపి నాయకురాలు ధరణి, లక్ష్మి, షేక్ ఆదాంబి వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం. నెల్లూరు జిల్లా కందుకూరు ఆంధ్రప్రదేశ్ 26 జిల్లాల నుండి తొమ్మిదో తారీకు ఆదివారం విజయవాడలోని పుల్లేటి కుర్తి వారి కళ్యాణమండపం చిట్టి నగర్ నందు విశ్వబ్రాహ్మణ విస్తృస్థాయి సమావేశం ఉదయం 10:30 గంటలకు జరుగుతున్నది కావున నెల్లూరు జిల్లాలోని విశ్వబ్రాహ్మణ అంతా కలిసి ఈ యొక్క సమావేశంలో పాల్గొని విశ్వబ్రాహ్మణుల సమస్యలపై చర్చ జరుగుతుందని కందుకూరు మాజీ విశ్వబ్రాహ్మణ కార్యదర్శి బొల్లోజుల బాల బ్రహ్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా మహిళాదినోత్సవ వేడుకులు

విశాలాంధ్ర-కావలి: అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా కావలి జనసేన పార్టీ కార్యాలయములో, నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యములో వీరమహిల కొప్పోల్ లక్ష్మి అధ్యక్షతన కవిత, సాహితీ, హెలన్, మాధురి తదితర వీరమహిలల సమక్షంలో మహిలలు అత్యధిక సంఖ్యలో పార్టీలో చేరారు. వారికి అళహరి సుధాకర్ పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. తదుపరి ఇంచార్జ్ సుధాకర్ .. వీరమహిలలు, నాయకులు, జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి వీరమహిలలకు మహిళాదినోత్సవ శుభకార్యాలు తెలియజేశారు తదుపరి వీర మహిళలను శాలువాలతో సత్కరించి వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొని వీరమహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పాల్గొన్నారు. ఇంటూరి సౌజన్య మాట్లాడుతూ ముందుగా అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి మహిళా విద్యావంతురాలై ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. నేడు పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రతి మహిళ వివిధ రంగాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని సౌజన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పువ్వాడ మౌనిక బత్తిన ఆదెమ్మ, మీనా మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) మహిళలను చైతన్యపరిచేలా స్ఫూర్తివంతమైన సందేశాన్నిచ్చారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషిచేశారన్నారు. ప్రభుత్వాలన్నీ కూడా మహిళలకు అండగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రతిఒక్కరూ వీటిని అందిపుచ్చుకుని ఉన్నతంగా జీవించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు.

చదువుతోనే సమానత్వం : అబ్దుల్ అజీజ్

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. తల్లి పాదాల చెంత మోక్షం లభిస్తుందని ఇస్లాం బోధిస్తున్నట్లు మహిళల ఔన్నత్యాన్ని వివరించారు. ఎన్టీఆర్ ఒక తండ్రిలా ఆలోచించి ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, రాజకీయంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించి జిల్లా పరిషత్, పంచాయతీ, మున్సిపల్ పాలకవర్గాల్లో మహిళలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. నేడు దేశవ్యాప్తంగా బేటీ పడావో...బేటీ బచావో కార్యక్రమం జరుగుతుందని, ఆడబిడ్డలందరూ బాగా చదువుకోవాలని, విద్యతోనే మహిళల అభ్యున్నతి, సమానత్వం సాధ్యమని అజీజ్ అన్నారు. ఆడపిల్లలను చదివించే బాధ్యతను తల్లులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

మహిళలకు రూ.440 కోట్లు మెగా చెక్కులు పంపిణీ: మహిళలకు స్వశక్తితో జీవించేందుకు మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్‌డివి ద్వారా 814 స్వయంసహాయక గ్రూపులకు 133 కోట్లు, 25470మందికి స్త్రీ నిధి రుణాలు 171.07 కోట్లు, విఆర్ఎఫ్ లోన్లు రూ.50లక్షలు, ఎంఎస్ఈ ఎస్ఎంఈ లోన్లు 35లక్షలు, మెప్మా ద్వారా 184 ఎస్‌హెచ్‌జిలకు 17.08 కోట్లు, రాపిడో బైక్‌లు, జీవనోపాధులకు, రిసోర్స్ పర్సన్స్‌కు, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా పిఎంఈజిపి పదిమందికి రూ.1.02 కోట్లు, చేనేత, జౌళిశాఖ ద్వారా 23మందికి 19.50లక్షల ముద్రారుణాలు, లీడ్‌బ్యాంకు ద్వారా పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 41మందికి 41 లక్షలు, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద ఏడుగురికి 1.80కోట్లు, కిసాన్ క్రెడిట్‌కార్డ్సు పశుసంవర్ధక, మత్స్యశాఖ రైతులు 456 మందికి 3 కోట్లు, పిఎం సూర్యఘర్ పథకం ద్వారా 104 మందికి 1.95కోట్లు, 5027మందికి ముద్రారుణాల కింద 67కోట్లు, సుకన్య సమృద్ధియోజన కింద 925మందికి పాస్‌బుక్‌లు, అంధులకు ఆర్థిక అసరాస్యత పుస్తకాలు ఐదుగురికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌డివి, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఏడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డివి పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మంత్రి లోకేషును ఆహ్వానించిన మలిశెట్టి

విశాలాంధ్ర-కావలి: కావలి రాజకీయాల్లో విలక్షణ నాయకుడిగా, టీడీపీలో అత్యంత ప్రభావశీలుడుగా అందరి ఆదరాభిమానాలు పొందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి లోని ఆయన నివాస గృహంలో కలిశారు. మలిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం ఈ నెల 12వ తేది ఉదయం 10 గంటలకు కావలి లోని ఉదయగిరి రోడ్డులో జమ్మలపాలెం వద్ద ఉన్న కన్వెన్షన్ హాలులో అత్యంత వైభవంగా జరగనున్నది. తన కుమార్తె వివాహ వేడుకకు ఆహ్వానించడానికి మలిశెట్టి వెంకటేశ్వర్లు పెళ్లి పత్రికతో మంత్రి నారా లోకేష్ నివాసానికి చేరుకున్నారు. మలిశెట్టి వెంకటేశ్వర్లును చూసి లోకేష్ ఒక్కసారిగా యువగళం పాదయాత్రను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రాజకీయ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ లోని యువతను భాగస్వామ్యం చేసేందుకు, చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు, నిర్భయంగా తమ గళాన్ని వినిపించేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రను చేపట్టారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 27 జనవరి 2023 తేదీన యువగళం పాదయాత్రను నారా లోకేష్ ప్రారంభించారు. పాదయాత్రకు సంబంధించిన కొన్ని ఏర్పాట్లును నారా లోకేష్ సూచనలు మేరకు మలిశెట్టి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. అలా మలిశెట్టి వెంకటేశ్వర్లుతో నారా లోకేష్‌కు అనుబంధం ఏర్పడింది. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 232 మండలాల్లో, మున్సిపాలిటీల్లో, 2028 గ్రామాల మీదగా 226 రోజులు పాటు సాగినా నారా లోకేష్ పాదయాత్రలో... 3,132 కిలోమీటర్లు నడిచారు లోకేష్. ఈ పాదయాత్రలో మలిశెట్టి వెంకటేశ్వర్లు అందించిన ఆత్మీయసేవలను నారా లోకేష్ గుర్తు చేసుకున్నారు. షెడ్యూల్ ను చూసుకుని వివాహ వేడుకకు వచ్చేందుకు ప్రయత్నిస్తానని మంత్రి లోకేష్ అభిమానపూర్వకంగా మలిశెట్టి వెంకటేశ్వర్లుకు చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు, సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర-రాపూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాపూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాపూరు లోని ప్రభుత్వ వైద్యశాలలోని డాక్టర్లను, వైద్యశాల సిబ్బందిని శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యశాల డైరెక్టర్ ఎగిటీల ప్రశాంతి, బిజెపి మండల ఉపాధ్యక్షురాలు కోటం రెడ్డి కుసుమ, కనుపూరు లక్ష్మీ, ఆసుపత్రి సిబ్బందితో సమస్యలు గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలే దేశానికి వెన్నుముక అని, బిజెపి మహిళలకు 33 శాతం కల్పించారు. సుకన్య సంయోజన పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని, అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల బిజెపి అధ్యక్షులు దూదల పెంచలయ్య, సామర్ధ జయసింహ, మండల ప్రధాన కార్యదర్శి మనుబో లు శివ ప్రసాద్, ఆదిరెడ్డి, గోపాల్, ప్రదీప్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టైలరింగ్ సెంటర్ కార్యాలయంలో మహిళ దినోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని కండలేరు డ్యామ్ లోని టైలరింగ్ సెంటర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను డిఇ ఎస్ఐడిఎఫ్ ఇండియా, చెన్నై కామాక్షి మహిళ మండలి సమయుక్తగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ కన్వినర్ ఏ.మహేంద్రరెడ్డి. వేపినా పి.పి.హెచ్‌సి సెంటర్ మెడికల్ ఆఫీ సర్ ప్రమీల రాజకుమారి. కామాక్షి మహిళ మండలి అధ్యక్షురాలు పి.రమణమ్మ, కండలేరు పోలీస్ స్టేషన్ ఎంఎస్ఐ వహాబ్, గురుకుల పాఠశాల టీచర్స్ ప్రమీల, రాజేశ్వరి, విద్యార్థులు, విద్యార్థిని వై.హైమవతి. డ్యాన్స్ మొదటి బహుమతి సీల్స్ చెన్నై జి.హిస్టెర్సల్ అందజేసారు. పై కార్యక్రమంలో డిఇఎస్ఐ ఎఫ్ ఇండియా మరియు. కామాక్షి మహిళ మండల సంయుక్తంగా గురుకుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థినిలు, టీచర్స్ ఎస్‌టి పొదుపు గ్రూపు వీఎవ జి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఎస్‌టి సంఘసభ్యులు పాల్గొన్నారు.

అదానీకృష్ణపట్నం పోర్టులో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: కృష్ణపట్నంలోని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ అదానీ ఫౌండేషన్ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది మహిళలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్, ఆయన భార్య చాందిని పటేల్‌తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. కృష్ణపట్నంలోని జెడ్.పి.పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.సరళ, పూజ్య శ్రీస్త మహిళా గ్రూప్ అధ్యక్షురాలు ఎకుమారి, కామాక్షమ్మ, వెంకట్రమణమ్మ, కమలమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్ మాట్లాడుతూ ఏకేపీఎల్ పరిధిలోని గ్రామాల మహిళలు ఏకేపీఎల్, అదానీ ఫౌండేషన్‌తో పనిచేస్తున్న మహిళల సాధికారతకు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ అదానీ ఫౌండేషన్ కట్టుబడి ఉన్నాయి. అదానీ ఫౌండేషన్ జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా సాధికారత పొందిన తర్వాత సమాజంలో మార్పును సృష్టించేవారిగా తమను తాము అభివృద్ధి చేసుకున్నందుకు మా గ్రామీణ మహిళలు సంతోషంగా గర్వంగా భావిస్తున్నాము. కెఫెపిసిఎల్‌కు ప్యాకేజ్డ్ సుగంధ ద్రవ్యాల సరఫరా కోసం పూజ్య శ్రీస్తా మహిళా గ్రూప్ అధ్యక్షురాలు కుమార్‌కు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. కుమార్, కామాక్షమ్మ అనే మహిళా వ్యవస్థాపకులు మాట్లాడుతూ అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ తమ సంస్థలను ప్రారంభించడానికి తమకు సహాయపడిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం, ముత్తుకూరు, గుమ్మలదిబ్బ, తమ్మినపట్నం, చలివేంద్రం, నార్కెలపల్లి, రాంనగర్, అర్కోట్‌పాలెం గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రెండు పొగాకు బ్యారన్‌లు దగ్ధం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలకేంద్రం అయిన వలేటివారిపాలెంలో వలేటి తిరుపతయ్య కు చెందిన ఒక బ్యారన్, వలేటి అంజమ్మ మరియు వలేటి మాల్యాద్రి ఇద్దరికి చెందిన ఒక బ్యారన్ శుక్రవారం రాత్రి పూర్తిగా దగ్ధం అయినాయి. క్యూరింగ్ సమయంలో పొగాకు కర్రలు జారి గొట్టాలపై పడడంతో మంటలు వ్యాపించడంతో 20 క్వింటాలు పొగాకు మంటల్లో కాలి బూడిద అయినట్లు బాధితులు వాపోయారు. ఈ ప్రమాదం లో 8 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. పొగాకు బోర్డు అధికారులు స్పందించి పరిహారం అందేలా చూడాలని కోరారు.

చుండి అంగన్వాడి కేంద్రంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని చుండి అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ సునీత హాజరైనారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా జీవించాలంటే పోషక విలువలతో కూడిన ఆహారం గురించి, వ్యక్తిగత పరిశుభ్రతను గురించి, 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేయడం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. పిల్లల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రంలో అంగన్వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, జ్యోతి, రాధ, అరుణ, కోటేశ్వరి ఆయాలు సుశీల, రమణమ్మ, తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం రెడ్ క్రాస్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళా పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు.

ఎస్సీ హాస్టల్ విద్యార్థినులకు ఆట వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు ఎస్సీ హాస్టల్ విద్యార్థినులకు ఆట వస్తువులను టిడిపి నాయకులు సానే వెంకట రమణయ్య, శివుడు రాజా గౌడ్ సహకారంతో శనివారం హాస్టల్ వార్డెన్ మహేశ్వరికు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య. మనుబోలు ఎస్సై రాకేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలనే ఉద్దేశంతో ఆట వస్తువులను పంపిణీ చేసిన టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పి.రామకృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆదేవిధంగా ఆటవిడుపు కొరకు చెస్, క్యారమ్స్ వాలీబాల్ వంటి ఆట వస్తువులు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్, అంకయ్య గౌడ్, సూరిశెట్టి నాగేశ్వరరావు, చల్ల గిరి ప్రసాద్, పద్మనాభ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలువాయిలో కియా కార్ న్యూ వర్షన్ విడుదల

విశాలాంధ్ర-కలువాయి: నూతనంగా కియా లో విడుదలైన సైరోస్ కారును కలువాయిలో జడ్పిటిసి సభ్యులు, బి. అనిల్ కుమార్ రెడ్డి బస్టాండ్ సెంటర్ నందు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా విడుదలైన కియా సైరోస్ చాలా బాగుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు సేల్స్ ఎగ్జిక్యూటివ్, గోపి, జీవిఎమ్స్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండల కేంద్రం అయిన వలేటివారి పాలెంలో మహిళా దినోత్సవం సందర్భంగా భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేష్ బాబు సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాంక్ ఆవరణలో కందుకూరు అత్లోట హాస్పిటల్, శారదా హాస్పిటల్, సంకల్ప హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు సౌదర్య, వాసవి, శ్రీవల్లి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ నరేష్ బాబు మాట్లాడుతూ మహిళలు సమాజంలో అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా శక్తివంతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేష్, సిబ్బంది చరణ్ తేజ్, సునంద్, రాజేష్, వెంకటేష్, కొండయ్య, నాగార్జున, బాలాజీ, శ్రీనివాసులు, తిరుమల ఆచారి, నజీర్, వెలుగు సీసీలు, విఓఏలు, కస్టమర్లు పాల్గొన్నారు.

కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కావలి: మహిళా దినోత్సవం సందర్భంగా కావలి రూరల్ పోలీస్ స్టేషన్ నందు డ్యూటీ చేయుచున్న పోలీస్ మహిళా ఉద్యోగినులను కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు మరియు ఎస్ ఐలు బాలకృష్ణ, తిరుమలరెడ్డి, బాజీబాబు, సిబ్బంది శాలువా కప్పి సత్కరించినారు.

క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఉలవపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా, ఉలవపాడు లోని సరయు న్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు హెచ్ సి జి ఎం ఎన్ ఆర్ సెంటర్, ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచితముగా గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు సరయున్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచితంగా నిర్వహించబడం జరిగినది . ఈ కార్యక్రమం నందు సరయున్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లోని గైనకాలజిస్ట్ డాక్టర్ సుస్మిత మరియు క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆళ్ల దీప్తి పాల్గొని 40 సంవత్సరాలకు పైబడిన మహిళలకు గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ 40 సంవత్సరాలు నిండిన మహిళలో వచ్చే అసహజమైన శారీరక మార్పులను ముందుగానే గుర్తించి గైనకాలజిస్ట్ డాక్టర్‌ని సంప్రదించినచో గర్భసంచి క్యాన్సర్ను చాలా వరకు నివారించే అవకాశం వుందని దానికి ఈ పాప్ స్మియర్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో మా సరయున్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎప్పుడూ ముందంజలో వుంటుందని దానిలో భాగంగానే ప్రతి బుధవారం ఉచితంగా ఓపి మరియు ప్రతి ఆదివారం ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న మహిళలకు మరియు ఉలవపాడు మండల పరిసర ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర-కావలి: రాష్ట్రంలోనే అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తీసుకొచ్చిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ బాబు సహాయ సహకారాలతో ఈరోజు 87 మంది లబ్ధిదారులకు 93,61,938 సీఎం సహాయ నిధి కింద నుంచి చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి సహాయం కోరే వారికి టిడిపి కార్యాలయంలో ఎప్పుడు సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రెడ్డి భరోసా కల్పించారు. మహిళా దినోత్సవం రోజు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, మలేపాటి నాగేశ్వర రావు, మహిళ నాయకురాలు పోతుగంటి ఆలేఖ్య, జోతి బాబు రావు, మధు బాబు నాయుడు, పొట్లూరు శ్రీనివాసులు, శానం హరి, ఉప్పాల వెంకటరావు, మనోహర్ యాదవ్, విష్ణు తేజ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్ల కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం, గం.10.30. కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30. లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ (ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షనలో నిర్వహించడం జరిగింది.

ఘనంగా మహిళ దినోత్సవం

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు సచివాలయం 1లో మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనుబోలు గ్రామపంచాయతీ ఫ్రెండ్లీ చైల్డ్ గా ఎంపిక రావడంబై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జడ్పిటిసి అనితమ్మ మాట్లాడుతూ స్త్రీ లేనిదే గమనం లేదని అదే విధంగా జననం కూడా లేదని ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. టిడిపి నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ గృహలక్ష్మి ఎప్పుడైతే నవ్వుతూ ఉంటుందో ఆ కుటుంబాలు కలకల్లాడుతుంటాయని అన్నారు. చంద్రబాబు నాయుడు మహిళ సాధికార కోసం పొదుపు సంఘాలను ప్రవేశపెట్టి మహిళలను ఆదుకున్నారని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని సూచించారు. ఎస్సై రాకేష్ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వాలు 50% రాయితీ కల్పించి అన్ని రంగాల్లో ముందు ఉండేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు. దేశంలో ఎవరైతే అత్యున్నత స్థానాలకి చేరి ఉన్నారు వారి అని ఆదర్శంగా తీసుకొని మహిళలు నడిచే విధంగా డెన్మార్క్ లో సోషలిస్ట్ చెప్పారని వివరించారు. అన్ని రంగాల్లో మహిళలు పోటీ దీటుగా నిలవాలని కోరారు.అనంతరం ఎంపీడీవో జలజాక్షి, టిడిపి రైతు సంఘం నాయకుడు రాయపాటి కిరణ్, ఈ ఓ ఆర్ డి నారాయణ, మహిళల అభివృద్ధి విశిష్టతపై పలు అంశాలను సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచి పద్మమ్మ ,టిడిపి నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, శివుడు రాజా గౌడ్, చల్ల గిరి ప్రసాద్, సాని వెంకట రమణయ్య, సుధీర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బండి కట్టు రవి, చింతల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గరుడయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ, అంగన్వాడి టీచర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-విడవలూరు: మండల కేంద్రమైన విడవలూరు లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కార్తీక్ శనివారం పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై మాట్లాడుతూ రైతులందరూ కూడా ప్రైవేట్ దళారుల చేత మోసపోకుండా ప్రభుత్వం వారి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాల్సిందిగా ఆయన సూచించారు. దానికి కావలసిన ప్లానిత ప్రమాణాలు పెద్ద పదార్థాలు వాళ్ళు మట్టి ఒక దానిక నాణ్యత ప్రమాణాలు వ్యర్థ పదార్థాలు రాళ్లు మట్టి ఒక శాతం చెడిపోయిన రంగు మారిన మొలకెత్తిన పురుగు తిన్న ధాన్యం ఐదు శాతం అలాగే కామ శాతం 17 శాతం ఉండాలని అన్నారు. ఈ పంట పంట నమోదు ఈ కేవైసీ పూర్తయిన రైతులు దాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. కోతకు దగ్గర వచ్చిన రైతులకు షెడ్యూలింగ్ ఇవ్వాల్సిందిగా రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ సహకార శాఖ డిసిఓ గుర్రప్ప సొసైటీ కార్యదర్శి గద్వాల్ రవి టెక్నికల్ అసిస్టెంట్ అవిస మోహన్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు మాతూరు శ్రీనివాసుల రెడ్డి బిస్కీబూటర్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి సాగునీటి సంఘం అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి ఎస్ సత్యం రెడ్డి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసమే మహిళలకు శ్రీరామరక్ష

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఆత్మ విశ్వాసమే మహిళలకు రక్ష అని, అవమానాలకు కుంగిపోకుండా ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఏడాది పొడుగునా ఎన్నో పండగలున్నా మార్చి 8న విశ్వవ్యాప్తంగా నిర్వహించే మహిళా దినోత్సవమే మహిళల పాలిట నిజమైన పండగన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆమె వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో కోవూరు నియోజకవర్గంలో వివిధ రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా ఉన్న పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. దీప ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా క్రీడలు, సామాజిక సేవ, సాంస్కృతిక తదితర రంగాలలో విశేష ప్రతిభ చూపిన దాదాపు 20 మహిళలకు సన్మానించి మెమెంటోలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి కష్టాలు ఎదురైనా నిరుత్సాహ పడకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యే అయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం, ఎంపి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రోత్సాహమే కారణమన్నారు. ఇంట్లో చెల్లిగా, అక్కగా, అమ్మగా, ఆడపడుచుగా అన్ని రకాల బాధ్యతలను మోసే మహిళలకు ఒక నాయకురాలిగా, సేవకురాలిగా, ప్రధానిగా, రాష్ట్రపతిగా దేశాన్ని నడిపించగలగడం పెద్ద సమస్య కాబోదన్నారు. ఎన్నో అవరోధాలు అధిగమిస్తూతమ కుటుంబాలను పోషించేందుకు, సమాజంలో గౌరవంగా జీవించేందుకు నిత్యం పోరాడే మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంకితం చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్ పర్సన్ నస్రీన్ ఖాన్, బుచ్చి జెడ్పిటిసి సూరా ప్రదీపా రెడ్డి, కౌన్సిలర్లు ప్రత్యూష, పుట్ట లక్ష్మి కాంతమ్మ, తాళ్ల వైష్ణవి నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రతినిధులతో పాటు టిడిపి నాయకులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, మోర్ల మురళి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముని చందనకు జిల్లా బెస్ట్ ఉమెన్ మేనేజర్ అవార్డు

విశాలాంధ్ర-నెల్లూరు (సిటీ): రాపూరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో మేనేజర్ గా పనిచేస్తున్న బి ముని చందన జిల్లా బెస్ట్ ఉమెన్ మేనేజర్ అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం నెల్లూరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఈ అవార్డు నందుకున్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, సహకార బ్యాంకు ఉన్నతాధికారులు చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. ముని చందన వెంకటగిరి సహకార బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్గా చేరి తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించింది. వృత్తి పట్ల అంకితభావం,కృషి పట్టుదలతో ఆమె అంచలంచెలుగా ఎదిగి అక్కడే అసిస్టెంట్ మేనేజర్గా కొంతకాలం పనిచేసింది. ప్రస్తుతం రాపూరు కేంద్ర సహకార బ్యాంక్లో మేనేజర్గా విధులు నిర్వహిస్తున్నారు. నష్టాల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న రాపూరు బ్యాంకును ఆమె అహర్నిశలు కష్టపడి లాభాల బాటలోకి తీసుకొచ్చింది. ఆమె ప్రతిభను, సేవలను గుర్తించి ఆమెను బెస్ట్ ఉమెన్ మేనేజర్ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు తనలో బాధ్యతలను మరింతగా పెంచిందని పేర్కొన్నారు.

నేడు 2025 మంది విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్కు జానపద నృత్య ప్రదర్శన

జానపదానికి నీరాజనం డాన్స్ మాస్టర్ నారాయణమూర్తి వెల్లడి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులతో 2025 మందితో ఆదివారం మధ్యాహ్నం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం జానపద నృత్య ప్రదర్శన ను నిర్వహిస్తున్నట్లు డాన్స్ మాస్టర్ నారాయణమూర్తి తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 మందితో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుట కొరకు జానపద నృత్య ప్రదర్శన నిర్వహణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు స్థానం సాధించుట కొరకు, ఇతర ప్రపంచ రికార్డులు పొందుట కొరకు అందరి విద్యార్థులతో ఏకకాలంలో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. గీతాంజలి మాట్లాడుతూ జానపదం అన్ని కలల్లోకి పురాతనమైనది కావడంతో ప్రజలు ఈ జానపద కళలను రోజు రోజుకి మరిచిపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ , శ్రేయ గ్రూప్ అధినేత అగస్టీన్, డిఇఓ బాలాజీ రావు, వెంకట నరసింహారావు, గీతాంజలి సహాయకారాలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ పాల్గొని చిన్నారుల నృత్య ప్రదర్శనను తిలకించి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-కావలి: ఈ లోక్ అదాలత్ లో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులు, ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును, అలాగే ఇరు పార్టీల వారు సమ న్యాయం పొందవచ్చు అని ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ కలిసి 10 సివిల్, 4210 క్రిమినల్ కేసులు మరియు చెక్ బౌన్స్ కేసులు అన్ని కలిపి సుమారు 4220 కేసులు పరిష్కారం అయ్యాయని, అలాగే సుమారు రూ.53,19,701 నగదును పరిష్కరించారు. అలాగే బిఎస్ఎన్ఎల్ కేసులు, బ్యాంకు కేసులు పియల్సి ద్వారా సుమారు రూ.33,45,659 రికవరీ చేశామని అని లోక్ అదాలత్ చైర్మన్ యం.శోభ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.పి. మృదుల కావలి న్యాయవాద సంఘ ప్రెసిడెంట్ కె.సురేంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సునీల్ బాబు, బెంచ్ మెంబర్లుగా యస్ యక్ష్ కెన్నెడీ, ఐ.సాయి ప్రసాద్ లను నియమించారు. ఈ లోక్ అదాలత్ లో న్యాయ వాదులు ఎ.ప్రసాద్ రెడ్డి, వేణు గోపాల రెడ్డి జగన్ మోహన్ రావు, శ్రీదేవి, జయలక్ష్మి, కోమలి, మంజూష, జ్యోతి, రవీనా, కలీం రోజ్దదార్ ప్రసన్న కుమార్, రాఘవ రావు మరియు ఇతర జూనియర్ న్యాయ వాదులు, మహిళా న్యాయవాదులు, లోక్ అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి, పోలీసులు, కోర్ధు సిబ్బంది, వివిధ బ్యాంకు వారు, కక్షిదారులు విరివిగా పాల్గొన్నారు. అదే విధంగా ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ మాట్లాడుతూ నేటితరం మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారు అని అలాగే చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి అని గౌరవంగా జీవితం గడపాలి అని తెలిపారు.. మహిళా దినోత్సవంను సందర్భంగా జడ్జిని మహిళా న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. ఈమె తోపాటు మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.